అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 23 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

ఘోర రోడ్డు ప్రమాదం కారు లారీ ఢీ నలుగురు యువకులు మృతి

మృతులంతా యువకులే పుట్టిన రోజునే మృత్యువు ఒడిలోకి

ఓబులసెట్టి పవన్, దాసరి శ్రీనివాసులు, ఎర్రగుడి చాకలి పవన్, షేక్ ముస్తాక్,ఫైల్ఫోటోలు, సంఘటన స్థలంలో డీకొన్న లారీ

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

నలుగురు స్నేహితులు కులాలు వేరైయినా, మతాలు వేరైయినా స్నేహం అనే మూడు అక్షరాల తో అంతా కలసిమెలసి జీవిస్తున్నారు. మృత్యువు పుట్టినరోజు రూపంలో వచ్చి నలుగురు స్నేహితు లను ఒకేసారి కబలించి,ఆ కుటుంబాల్లో విషాద ఛాయలు అములుకున్నాయి....వివరాల్లోకి వెళ్లితే అనంతపురం నగరంలోని స్టాలిన్‌నగర్, ఏఎస్‌నగ ర్‌కు చెందిన ఓబులసెట్టి పవన్(24)తండ్రి ప్రసాద్ ఏఎస్‌నగర్ ,దాసరి శ్రీనివాసులు(24)తండ్రి వెంకటేష్, ఎర్రగుడి చాకలి పవన్‌కుమార్ (22) తండ్రి నారాయణస్వామి, షేక్ ముస్తాక్(20) తండ్రి మహబూబ్‌భాష, వీరిలో ముస్తాక్ పుట్టిన రోజు కావడంతో మిత్రులంతా కలసి అనంతపు రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంతా కలిశారు.అక్కడ ఓ రెస్టారెంట్లో బర్త్‌డే పార్టీ చేసుకొని భోజనం చేశారు. అర్ధరాత్రి సమయంలో మరో స్నేహితుడు ఇన్నోవా కారు తీసుకొని పవన్ నానమ్మ గ్రామం అయినా నార్పలకు అనంతపురం నుండి బయలుదేరారు, బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రేకులకుంట గ్రామం దాటగానే నార్పల వైపు నుండి అనంతపురం వస్తున్న లారీ వేగంగా డీ కొనడంతో కారులో ప్రయాణిస్తు నలుగురు యువకుల బలమైయిన గాయాలు కావడంతో అక్కడికి అక్కడే మృతిచెందారు.లారీ డ్రైవరుకు రెండు కాళ్ళు విరిగాయి.మృతి చెందిన యువకుల అవయవాలు సంఘటన స్థలంలో చెల్లాచెదురుగా వ డి పో యి నా యి , వి ష య ం తెలుసుకున్న బుక్కరాయసముద్రం సిఐ కరుణాకర్ సంఘటన స్థలానికి చేరుకొని యువకుల మృతదేహాలను పోస్టుమార్డరు నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు.అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

100 రోజుల్లో..100 అభివృద్ధి సంక్షేమాలు

-బాబు, పవన్‌ల డబుల్ ఇంజన్‌తోనే సంక్షోభంలో సంక్షేమం సాధించాం -గోరంట్లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సవితమ్మ

ర్యాలీలో పాల్గొన్న మంత్రి

గోరంట్ల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో వందసంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టామని ఇది కూటమిప్రభుత్వ విజయ మని రాష్ట్ర బిసిసంక్షేమం, చేనేత, జౌళిశాఖా మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గోరంట్లలో ఆదివారం ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ నేతృత్వంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల ఎ ట్ ట ణ వీ ధ్ ల్లో బ్యానర్లతో ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు ప్రజలకు పంపిణీ చేస్తూ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన నేపథ్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వంద రోజుల్లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వంద సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రధానంగా నిరుద్యోగ యువతకు అండగా డిఎస్‌పి, ఫించన్ల పెంపు, ప్రతి నెలా 1వతేదీన ఉద్యోగులకు జీతాలు, ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనాలు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంతో పాటు విజయవాడలో జరిగిన వరద బాధితులకు అండగా నిలవడం వంటి అనేక కార్యక్రమాల్లో ప్రభుత్వం సఫలీకృతమైందని మంత్రి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పచ్చా అశోక్, రుషభ, మెడికల్‌స్టోర్ శ్రీనివాసులు, కిషోర్‌రాయల్, రంగయ్య, పంచాయతీ ఇఒ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే దీపావళికి మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు

- అమ్మకు వందనం కూడా త్వరలోనే అమలు చేస్తాం - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

వందరోజుల్లో వందకుపైగా హామీలను నెరవేర్చిన ఈ ప్రభుత్వం.. మిగిలిన వాటిని కూడా త్వరలో అమలు చేస్తుందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని కుంటిమద్ది, గంగంపల్లి, మాధాపురం, కేజికుంట, నసనకోట, దుబ్బార్ల పల్లి, తిమ్మాపురం, గరిమేకలపల్లి గ్రామంలో పర్యటించారు. వంద రోజులు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిం చారు. గ్రామాల్లో ప్రతిఇంటి వద్దకు వెళ్లిప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అక్కడే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. గతంలో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడని విమర్శలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ, పింఛన్ల పెంపు, రైతులకు ఇవ్వాల్సిన 1600 కోట్ల బకాయిలతోపాటు అనేక హామీలు అమలు చేశామన్నారు. అలాగే ప్రజల స్థలాలను కాజేసేందుకు తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్‌యాక్టును రద్దు చేశామన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 16వేల ఉద్యోగాలను కల్పించనున్నామన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామస్తులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం 36 వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశామని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతకి అందజేశారు.

బదిలీల్లో పవన్‌కళ్యాణ్ రూటే వేరు

- సిఫార్సు లేఖలకు చెల్లు చీటీ..? - కంగుతింటున్న టిడిపి ముఖ్య నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

బదిలీల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనదైన మార్కు చూపించారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ బదిలీల్లో తనదైన శైలిని చూపించారన్న అభిప్రాయం ఉంది. బదిలీల్లో భాగంగా ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇతర ముఖ్య నాయకులు ఇచ్చిన సిఫార్సు లేఖలను కూడా పక్కన పెట్టినట్లు అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బదిలీల్లో డిప్యూటీ సీఎం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో టిడిపి ఎమ్మెల్యేలు ఖంగుతింటున్నట్లు అభిప్రాయం వ్యక్తం అయింది. రాష్ట్రంలో బదిలీలకు ఆదివారం చివరి రోజు కావడంతో ఆయా ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు వివిధ జిల్లాలకు సంబంధించి ఒక చోటు నుంచి మరో చోటుకి బదిలీలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆయా జిల్లాల్లో కూడా జిల్లా అధికారులు బదిలీల ప్రక్రియలు పూర్తి చేశారు. ఇందులో భాగంగా పంచాయితీ రాజ్‌శాఖకు సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారి శశిభూషణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యంగా పంచాయితీ రాజ్‌శాఖలో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు బదిలీ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులు ఇలా ఉన్నాయి. ఎవిఎస్ శ్రీనివాస్‌ను కాకినాడ పంచాయితీ రాజ్ ఎస్ఈగా, పి.వెంకటరమణరావును కృష్ణ పంచాయితీరాజ్ ఎస్ఈగా, ఎం.శంకర నారాయణను చిత్తూరు పంచాయితీరాజ్ ఎస్ఈగా, ఎగి జ్యూటివ్ ఇంజినీర్ ఎం.శివ ప్రసాద్‌ను రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయానికి డిప్యూటేషన్‌పై పంపారు. జహీర్ ఆసీంను అనంతపురం పంచాయితీరాజ్ ఎస్ఈగా బదిలీ చేశారు. ఎం.ఓబులరెడ్డిని ప్రకాశం పంచాయితీరాజ్ ఎస్ఈగా ఐ మల్లేశ్వరిని ఏలూరు పంచాయితీరాజ్ఎస్ఈగా బదిలీ చేశారు. ఎగి జ్యూటివ్ ఇంజినీర్ ఎన్.హుస్సేన్‌ను శ్రీకాకుళం పంచాయితీ రాజ్ఎస్ఈగా బదిలీ చేశారు. ఎగ్యుక్యూటివ్ ఇంజినీర్ కె.శ్రీనివాసరావును విశాఖపట్నం పంచాయితీరాజ్ ఎస్ఈగా బదిలీ చేశారు. వి.రామచంద్రారెడ్డిని కర్నూలు పంచాయితీ రాజ్ ఎస్ఈగా, పి.వెంకటశివారెడ్డిని ఏపి ఎంఎస్ఐ డిసి ఎండిగా డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. ఈ విధంగా పంచాయితీ రాజ్ ఎస్ఈలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా పలు జిల్లాలకు సంబంధించి జిల్లా పరిషత్ సీఈఓలను కూడా బదిలీ చేశారు. విశాఖ పట్నం డిప్యూటీ సిఈఓగా పని చేసే డి.సత్యనారాయణను శ్రీకాకుళం డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. గుంటూరులో డిఎల్‌డిఓగా పని చేసే పావులూరి బాలమ్మను ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. కె.రాజకుమార్ ప్రస్తుతం విజయనగరం డిప్యూటీ సీఈఓగా పని చేస్తున్నారు. ఈ అధికారిణి విశాఖపట్నం డిప్యూటీ ఈసీఓగా బదిలీ చేశారు. శ్రీకాకుళం డిప్యూటీ ఈసీఓగా పని చేసే ఆర్.వెంకటరామన్‌ను విజయగనరం డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. కోనసీమ డ్వామాలో పని చేసే కె.భీమేశ్వర్‌ను వెస్ట్ గోదావరి డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. విజయనగరం డ్వామా ఏపిడిగా పని చేసే సిఎస్.కృష్ణను గుంటూరు జడ్పి సీఈఓగా బదిలీ చేశారు. గుంటూరు జిల్లాపరిషత్ సీఈఓగా పని చేసే జే.మోహన్‌రావును నెల్లూరు డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. గుంటూరు డిప్యూటీ సీఈఓగా పని చేసే జె.మోహన్‌రావును నెల్లూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు క్లస్టర్ ఏపిడిగా పని చేసే జుబేదాను చిత్తూరు డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా డ్వామా అడ్మినిస్ట్రేటివ్‌గా పని చేసే పి.మైథిలీ అదే కడప జిల్లా డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో డిఎల్‌డిఓగా పని చేసే వెంకట సుబ్బయ్యను అనంతపురం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా బదిలీ చేశారు. అనంతపురం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా పని చేసే కె.లలితాభాయిని ఇక్కడి నుంచి బదిలీ చేశారు. ఈ విధంగా పంచాయితీరాజ్‌లో బదిలీలు చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లా పంచాయితీ అధికారులు బదిలీ :

నెల్లూరు జిల్లా పంచాయితీ అధికారిగా ఎల్.శ్రీధర్‌రెడ్డి, కృష్ణ డిపిఓగా జె అరుణ, కర్నూలు డిపిఓగా ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి, కాకినాడ గ్రామ పంచాయితీ ఆఫీసర్‌గా వి.రవికుమార్, కెఎల్.ప్రహ్లాదరావును బాపట్ల డిపిఓగాను వి.రవికుమార్‌ను కాకినాడ డిపిఓగా భారతి సౌజన్యను శ్రీకాకుళం డిపిఓగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంవిఏ శ్రీనివాస్‌రావును విశాఖపట్నం డిపిఓగా, వి.వెంకటనాయుడును ప్రకాశం డిపిఓగా పి.నాగరాజు నాయుడును అనంతపురం డిపిఓగా బి.శాంతలక్ష్మిని డా.బిఆర్.అంబేద్కర్ జిల్లాకు, కె.అనురాధను ఏలూరు డిపిఓగా, డి.సుశీలదేవిని తిరుపతి డిపిఓగా, బి.భాస్కర్‌ను కర్నూలు డిపిఓగా నాగేశ్వర్‌నాయక్‌ను చిత్తూరు డిపిఓగా టి.వెంకటేశ్వరరావును విజయనగరం డిపిఓగా, అరుణశ్రీని విజయనగరం డిపిఓగా బదిలీ చేశారు. నాగసాయి కుమార్‌ను గుంటూరు డిపిఓగాను, బి.లవరాజును ఏఎస్ఆర్ జిల్లా డిపిఓగాను, లావణ్యకుమారిని ఎన్టీఆర్ జిల్లా డిపిఆర్ఓగాను, షేక్ జమివుల్లాను నంద్యాల డిపిఓగాను, పెనుకొండ డిఎల్‌డిఓగా పని చేసే వై.సమతను శ్రీ సత్యసాయి జిల్లా డిపిఓగా బదిలీ చేశారు. వి.శమంతకమణిని అనకాపల్లి డిపిఓగా, బి.బాలకృష్ణరెడ్డిని అన్నమయ్య జిల్లా డిపిఓగా, డి.శ్రీనివాసరావును ఈస్ట్ గోదావరి జిల్లా డిపిఓగా, జి.రాజ్యలక్ష్మిని వైఎస్ఆర్ కడప జిల్లా డిపిఓగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ (ఫైల్ఫోటో)

హంద్రీనీవా కాలువలను విస్తరించి రాయలసీమ జిల్లాలకు పూర్తి స్థాయిలో

ప్రాజెక్టు ఉపయోగపడేలా చర్యలు

- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు - బెళుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయరును పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు - కళ్యాణదుర్గం-రాయదుర్గం బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా చెరువులకు నీరు ఇవ్వాలని మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యేలు కాలువ,సురేంద్రబాబు

కళ్యాణదుర్గం-రాయదుర్గం ప్రాంతాలలోని బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు కాలువ,సురేంద్రబాబులు, జీడిపల్లి రిజర్వాయరులోని పంప్ హౌస్‌లను పరిశీలిస్తున్న దృశ్యం

బెళుగుప్ప / కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రాయలసీమ జిల్లాలకు వరప్రసాదిని అయిన హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు కాలువలను మల్యాల నుండి కాలువలను వెడల్పు చేసి,పూర్తి సామర్థ్యంతో సాగునీటిని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదేశాలతో చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆదివారం బెళుగుప్ప మండల పరిధిలోని జీడిపల్లి రిజర్వాయరును, పంప్‌హౌస్‌లను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయల సీమలో ఇరిగేషన్ వ్యవస్థ అంతా నిర్వీర్యమై 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిన పరిస్థితి నెలకొందన్నారు.అందుకు నిదర్శనంగానే హంద్రీ-నీవా ప్రాజెక్టును చూడవలసివస్తోందన్నా రు.రా ష్ట్ర ముఖ్యమంత్రి 3850 క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో హంద్రీ-నీవా ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి, మచ్చుమర్రిని సమాంతరంగా నిర్మాణం చేసి రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలకు హంద్రీ-నీవా ద్వారా సాగు,తాగునీరు అందించాలని అలోచనతో పనిచేసారన్నారు. అయితే ప్రస్తుతం 1800-1900 క్యూసెక్కులు మాత్రమే నీరు వచ్చే పరిస్థితి ఉందన్నారు. గత ఐదేళ్ళలో 3,850 క్యూసెక్కుల నీరు వెళ్లే విధంగా పనులు పూర్తి చేసి ఉంటే నేడు పూర్తి సామర్థ్యంతో హంద్రీ-నీవా కాలువలను ఉపయో గించుకునే పరిస్థితి ఉండేదని అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో హంద్రీ-నీవాకు 4వేల కోట్ల రూపాయలు ఐదేళ్లలో ఖర్చుచేస్తే గత వైకాపా ప్రభుత్వం రూ.500 కోట్లు కూడా వెచ్చించలేదన్నారు.60 టిఎంసిల నీటిని తీసుకో వాల్సిన హంద్రీ-నీవా కాలువ ఇపుడు కేవలం 25,30 టిఎంసిల నీటిని కూడా వాడుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు ఇచ్చిన అదేశాల మేరకు పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పనిచేసేవిధంగా చర్యలు తీసుకుంటా మన్నారు.మెయిన్ కెనాలులో 3,850 క్యూసెక్కు ల నీరుప్రవహించేలా ప్రధాన కాలువను విస్తరించి పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సిఎంఆదేశాలమేరకే ఇరిగేషన్ అధికారు లతో కలసి మల్యాల నుండి 700 కిలోమీటర్ల కాలువను పరిశీలించి, ప్రాక్టికల్‌గా ఒక నివేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జీడిపల్లి రిజర్వాయరు వద్ద ఉన్న పంప్‌హౌస్ పనితీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో రాయదుర్గం,కళ్యాణదు ర్గం ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు,అమిలినేని సురేంద్రబాబు, ప్రాజెక్టు సిఇ నాగరాజు, హెచ్ఎన్ ఎస్ఎస్ ఎస్ఇ దేశే నాయక్,మైనన్, ఇఇ రాజా స్వరూప్‌కుమార్,డిఇలు శ్రీనివాసనాయక్, రామ చంద్రమూర్తి, రాఘవేంద్రరావు, ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథరెడ్డి, అర్డీఓ రాణిసుస్మిత,ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

విలేఖరులతో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల నాయుడు

బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా 114 చెరువులకు సాగునీరు ఇవ్వండి :-

కళ్యాణదుర్గం,రాయదుర్గం ఎమ్మెల్యేలు కాలువ, సురేంద్రబాబులు వినతిపత్రం అందజేత

-సానుకూలంగా స్పందించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

జీడిపల్లి రిజర్వాయరు పరిశీలనకు వస్తున్న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు కాలువపల్లి గ్రామం వద్ద కళ్యాణ దుర్గం-రాయదుర్గం ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివా సులు, అమిలినేని సురేంద్రబాబులు ఘనస్వా గతం పలికారు. ఈ సందర్భంగా ఈప్రాంతాలకు జీవనాడి అయిన హంద్రీ-నీవా కాలువల ద్వారా సాగునీటిని బిటిపితో పాటు కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా కరువు పీడిత ప్రాంతమైన కళ్యాణదుర్గం ప్రాంతంలోని 114 చెరువులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ పథకానికి గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజ చేసి, కాలువల తవ్వకాన్ని ప్రారంభించిన వైనాన్ని వివరించారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో శంఖారావం కార్యక్రమానికి వచ్చిన జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు కూడా అధికారంలోకి రాగానే కాలువలకు నీరిచ్చే కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేసారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ పూర్తి సామర్థ్యంతో హంద్రీ-నీవా ప్రాజెక్టును సద్వినియోగం చేసుకునే సందర్భంలో కళ్యాణదుర్గం-రాయదుర్గం ప్రాంతాలకు కూడా సాగునీరు అందించడంలో తొలిప్రాధాన్యత ఇస్తామని భరోస ఇచ్చారు.

దులీప్ ట్రోఫీ విజేత ఇండియా ఏ

- రన్నర్స్‌గా ఇండియా సీ - రిక్కీ భుయ్ అజేయ సెంచరీ - సాయి సుదర్శన్ సెంచరి వృధా - ముగిసిన దులీప్ ట్రోఫీ

- దులీప్ ట్రోఫి విజేత జట్టుకు ట్రోఫి అందజేసిన ఏసిఏ కార్యదర్శి సానా సతీష్ బాబు

ప్లేయర్ ఆప్ ద మ్యాచ్ శాశ్వత్ రావత్, ప్లేయర్ ఆప్ ద మ్యాచ్ రిక్కీ భుయ్, ప్లేయర్ ఆప్ ద సీరిస్ అన్షుల్ కాంబోజ్

అనంతపుర్ం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:

దులీప్ ట్రోఫీని ఇండియా ఏ జట్టు కైవసం చేసుకుంది.టోర్నీలో ఇండియా ఏ జట్టు 12 పాయింట్లతో ఆగ్రస్థానంలో నిలచి టోర్నీ విన్నర్స్‌గా నిలచింది.9 పాయింట్లతో ఇండియా సి జట్టు రన్నర్స్‌గా నిలచింది.అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో చివరి రౌండ్ పోటీలు ఆదివారం ముగిసాయి.ఇండియా ఏ జట్టు 132 పరుగులతో ఇండియా సీ జట్టు పై,ఇండియా డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో ఇండియా బీ జట్టుపై విజయం సాధించాయి.ఇండియా బీ తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ బ్యాట్స్‌మెన్ ఆజేయ శతకం చేసిన రిక్కీ భుయ్ 56,119,అర్ధ సెంచరీ,సెంచరీ చేసి ప్లేయర్ అప్ ద మ్యాచ్‌గా నిలచారు.ఇండియా ఏ తో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారుడు సాయి సుదర్శన్ సెంచరి సాధించాడు.ఇండియా సీ తో జరిగిన మ్యాచ్‌లో ఏ జట్టు క్రీడాకిరుడు శాశ్వత్ రావత్ 124,53 సెంచరి,అర్ధ సెంచరీ సాధించి ప్లేయర్ అప్ ద మ్యాచ్‌గా నిలచారు.ఇండియా సీ జట్టు క్రీడాకారుడు అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ అప్ ద సీరిస్‌గా(16,వికెట్లు,41 పరుగులు) నిలిచాడు. టోర్నీ విజేత ఇండియా ఏ జట్టుకు ఏసీఏ కార్యద ర్శి సానాసతిస్‌బాబు విన్నర్స్‌కప్‌ను అందజేశారు. రన్నర్స్‌కు మంత్రి పయ్యావుల కేశవ్ కప్‌ను అందజేశారు,స్టైకర్ అప్‌దసిరిస్‌కు మంత్రి పయ్యా వుల కేశవ్,ప్లేయర్ అప్ ద మ్యాచ్‌కు సంభందించి ఏ గ్రౌండ్‌లో ఆర్డీటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఫో ఫెర్రర్,బి గ్రౌండ్‌లో ఏసీఏ అతిథి ఆర్.వి.ఎస్.కె. రంగారావ్,క్రీడాకారులకు చెక్‌లను అందజేశారు.

రిక్కీ భుయ్ అజేయ శతకం ఇండియా డీ భారి విజయం:

ఇండియా బీ తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ జట్టు భారి విజయం సాధించింది.ఓవర్‌నైట్ స్కోర్ 244/5తో ప్రారంభించిన ఇండియా డీ జట్టు 305పరుగులకు అలౌట్‌అయ్యింది. తెలుగు తేజం రిక్కీభుయ్ అజేయశతకం సాధించాడు. టోర్నీలో రిక్కీ భుయ్ రెండవ సెంచరీ ఇది.124 బంతులు ఎదురుక్కోని రిక్కీ భుయ్ 15 ఫోర్లు,3 సిక్సర్ల సహాయంతో 119 పరుగులతో అజేయం గా నిలిచాడు.దీంలో ఇండియా డీ జట్టు మొదటి ఇన్నింగ్స్ అధిక్యాన్ని కలుపుకోని ఇండియా బీ జట్టు ముందు 373 లక్ష్యాన్ని ఉంచింది.

అర్షదీప్,థాకరే దాటికి బీ జట్టు 115 పరుగులకు అలౌట్:

373 భారి పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన ఇండియా బీ జట్టు,ఇండియా డీ జట్టు బౌలర్లు అర్షదీప్ సింగ్,అదిత్య థాకరే దాటికి విలవిలలా డింది.వీరిద్దకు నిప్పులు చెరిగె బౌలింగ్‌తో బీ జట్టు పై విరుచుకు పడ్డారు.అర్షదీప్ సింగ్ 11.2 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి 6 వికెట్లు,అదిత్య థాకరే 11 ఓవర్లలో 59 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగోట్టారు.దీంతో ఇండియా బీ జట్టు 22.2 ఓవర్లలో కువలం 115 పరుగులకు అలౌట్ అయ్యింది.ఇండియా డీ జట్టు 257 భారి పరుగుల తేడాతో బీ జట్టుపై గెలుపోంది.

సాయి సుదర్శన్ సెంచరి వృధా

దులీప్ ట్రోఫీ ఛాంపియన్ టీయ్ ఇండియా ఏ

ఇండియా ఏ జట్టు విజయం:

ఇండియా ఏ తో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారులు సాయి సుదర్శన్ సెంచరీ వృధా అయింది.ఓవర్‌నైట్ స్కోర్ 270/6తో ప్రారంభించి న ఇండియా ఏ జట్టు మరో 16 పరుగులు జోడించి డిక్లేర్డ్ చేసింది.దీంలో ఇండియా సీ జట్టు ముందు 350 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.భారి పరుగుల ఛేధనలో ఇండియా ఏ జట్టు బౌలర్ల దాటికి సీ జట్టు క్రీడాకారులు నిలవలేకపోయారు. 81.5 ఓవర్లలో 217 పరుగులకు అలౌట్ అయ్యిం ది ఇండియా సీజట్టు.అ జట్టులో సాయి సుదర్శన్ ఒంటరీ పోరాటం చేశాడు.206 బంతుల్లో 11 ఫోర్లసహాయంతో సాయి సుదర్శన్ 111 పరుగులు చేశాడు.కోట్టెన్ రుతురాజ్ గైక్వార్డ్ 44(5ఫోర్లు), వైశాక్ 17,ఇషాన్ కిషాన్ 17 మినహా మిగవారు రెండకెల స్కోర్‌కూడా దాటలేక పోయారు.ఇండీ యా ఏ జట్టు బౌలర్లు ప్రసిద్ధి క్రిష్ణ 3,తనుష్ కోటియన్ 3,అఖిబ్ ఖాన్,శ్యామ్స్ ములానీ 2 వికెట్లు తీసుకున్నారు.దీంతో ఇండియా ఏ జట్టు 132 పరుగుల తే

ఉచిత కంటి వైద్య శిభిరం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

వైద్య చికిత్సలు అందజేస్తున్న డాక్టర్లు

పట్టణంలోని లిటిల్ రోజస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కళ్యానదుర్గం వారి ఆధ్వర్యంలో పుష్పగిరి, కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో దాదాపు 40 మంది వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతన్న వారు పాల్గొన్నారు. 11 మందికి కంటిలో శుక్లాలు, పొరలు ఉన్నందున వారిని కంటి ఆపరేషన్ల కోసం కడప నగరంలో గల పుష్పగిరి ఆసుపత్రికి ఆదివారం తీసుకెళ్లడం జరిగింది. వారికి శాస్త్ర కంటి ఆపరేషన్లు చేసిన తర్వాత రెండు రోజులలో వారందరినీ వారి ఇంటి దగ్గరకు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రతినెల కళ్యాణదుర్గం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో.. ఉచిత కంటి పరీక్షల శిభిరం నిర్వమించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది. ఈ సదావకాశాన్ని నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ తరపున కోరామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ మోదుపల్లి రమేష్‌బాబు, (లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్), కంబాల తిమ్మారెడ్డి (కార్యదర్శి-లయన్స్ క్లబ్ ఆఫ్ కళ్యాణదుర్గం), బి.మాచన్న (లయన్స్ క్లబ్ చార్టెడ్ సభ్యులు), యోగానంద పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి అధికారులకు పట్టదా....,?

-సచివాలయంకు కూతవేటులో ఇలావుంటే అధికారులకు కనపడదా

-గ్రామాభివృద్ధి మాటల్లోనేనా చేతల్లో చూపరా

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త,

ఎరడికెరలో మురుగునీరు నిలిచిన దృశ్యం

మండలోని ఎరడికెర గ్రామంలో తిప్పేస్వామి తేరు వద్ద మురుగునీరు నిలిచి పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే అధికారులకు పట్టదా పచివాలయంకు కూతవేటు దూరంలో మైన్‌రోడ్డుపై మురుగునీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం తమకేమిపట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి నిత్యం సచివాలయ సిబ్బంది అదేదారిలో సచివాలయంకు వెళతారు ప్రజలకు ఇబ్బందిఅని తెలియదా అన్న విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.గ్రామాభివృద్ధి అన్నది మాటల్లోనేనా చేతల్లో అధికారులు చూపరా అన్న విమర్శలు ప్రజలనుండి వినిపిస్తున్నాయి దోమలు వ్యాప్తిచందకుండా మురుగునీరు తొలగించి శుభ్రంగా వుంచాల్సిన అధికారులు తమకేమి పట్టనట్టు వ్యవహరించడంపై ప్రజల్లో విమర్శలకు తావుఇచ్చినట్టుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారా వేచిచూడాలి.

వైఎస్ జగన్ తన విశ్వసనీయతను నిరూపించుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా

గుత్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే మధు మాట్లాడుతున్న దృశ్యం

కోట్లాది మంది హిందువులు మనోభావాలతో ముడిపడి వున్న తిరుమల లడ్డు తయారీలో నెయ్యిలో జరిగిన కల్తీ వ్యవహారంలో మాజీ సిఎం వైఎస్ జగన్ తన విశ్వసనీయతను నిరూపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా డిమాండ్ చేశారు. ఆయన రాజకీయంగా విమర్శలు చేస్తున్నారే తప్పా కల్తీ జరగలేదు అన్న దానికి ఆధారాలు చూపలేకపోతున్నారని విమర్శించారు. స్థానిక వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెయ్యి కల్తీ వ్యవహారంపై ప్రభుత్వం ప్రస్పుటంగా డాక్యుమెంటరీ రూపంలో ఆధారాలను ప్రదర్శిస్తోందన్నారు. ఈ వ్యవహారంలో తమ ప్రమేయంలేదని వైకాపా నేతలు, మాజీ సిఎం చిత్తశుద్ధి వుంటే తమ ఆధారాలను పత్రాల రూపంలో టిటిడి వెబ్‌సైట్‌లోగాని తమ పార్టీ వెబ్‌సైట్‌లో గాని పొందుపర్చాలన్నారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినప్పటికి తిరుమల పవిత్రతను ఎవరూ అడ్డుకోలేరని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపిఎస్ గురుకుల సంస్థ ఎండి శ్రీహరిగుప్తా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కిషోర్‌బాబు, న్యాయవాది మహేష్‌కుమార్, గౌతమపురి ఉత్సవ కమిటీ, హిందూ ఆలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూపరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భజరంగ్‌దళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కురుబల ఆత్మీయ సమావేశం

ఎన్నికైన నూతన కరుబ కమిటీ సభ్యులు

కంబదూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమల మల్లేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో కురుబ సంఘం మండల అధ్యక్షులు వెంకటంపల్లి రామకృష్ణ సభాధ్యక్షతన ఆదివారం కురుబ కుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజినేయులు, కళ్యాణదుర్గం నియోజకవర్గ కురుబ సంఘం అధ్యక్షులు కామక్కపల్లి నాగరాజు, 5 మండలాల కురుబ సంఘం అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బోరంపల్లి ఆంజినేయులు మాట్లాడుతూ.. ప్రతి కురుబ కుల సోదరుడు ఏ రాజకీయ పార్టీలో ఉన్నా సరే కుల సంఘ సభ్యులకు విరివిగా తరలి వచ్చి ఐక్యతను చాటుకోవాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. కంబదూరు మండల కురుబ సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులుగా చెన్నంపల్లి శివారెడ్డి, మండలాధ్యక్షులుగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా బొమ్మయ్య, మాదవయ్య, చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా ఐపార్సుపల్లి బోర్ల మల్లేష్, కార్యదర్శిలుగా డిష్ మాదవయ్య, తిమ్మాపురం రవి, కోశాధికారిగా కొత్తపల్లి బసవరాజు, ప్రచార కార్యదర్శిగా ఓబగానపల్లి ముత్యాలప్ప, కమిటీ సభ్యులుగా మేళ్లకుంట వెంకటేషులు, మారుతి, నగేష్‌లను ఎన్నుకున్నారు.

నేడు ఎమ్మెల్యే గొడిశెలపల్లికి రాక....

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వంద రోజుల పాలన ప్రగతికి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేడు(సోమవారం)సాయంత్రం 4.30గంటలకు డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి గ్రామానికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రానున్నట్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యు,హనుమంతరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

పిఎం సూర్య ఘర్ యోజనను సద్వినియోగం చేసుకోండి

-విద్యుత్‌శాఖ ఏఇ వెంకటేశులు

లేపాక్షి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సోలార్ పలకలను పరిశీలిస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం సూర్యఘర్ బిజిలి యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లేపాక్షి మండల ట్రాన్స్‌కో ఏఇ వెంకటేశులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన లేపాక్షిలో సీనియర్ జర్నలిస్టు ఎల్.రాంప్రసాద్ ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసిన 1.5 కిలో వాట్ల సోలార్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం వద్ద దీర్ఘకాలంలో విద్యుత్ ఎంతో ఉయోగపడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ దేశ అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఏజెన్సీ తరుపున లక్ష్మయ్య, లైన్‌మెన్ షాహీద్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఏఇ

దసరా ఉత్సవాలపై సమీక్ష

లేపాక్షి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

దసరా ఏర్పాట్లపై చర్చిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దుర్గ, పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు ఏర్పాటుపై ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. అందుకు గ్రామస్తులతో పాటు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గతంలో కంటే ఘనంగా ఉత్సవాల నిర్వహణకు కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, సర్పంచు ఆదినారాయణ, ఇఒ నరసింహమూర్తి, గ్రామ పెద్దలు రాంప్రసాద్, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కల్యం గ్రామంలో కార్డన్ అండ్ సర్చ్ చేసిన పోలీసులు...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

గ్రామస్థులతో మాట్లాడుతున్న పోలీసులు

మండలంలోని కల్యం గ్రామంలో పోలీసులు కార్డన్ అండ్ సర్చ్‌చేసి పాత కేసులలో నేరస్తులు, అక్రమ మద్యం అమ్మిన నేరస్తులు, అనుమానితుల ఇల్లు, పరిసర ప్రాంతాలు, వాహనాలను ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం అర్బన్ సీఐ వెంకటరమణ, డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, కణేకల్లు, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట ఎస్సైలతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ మద్య గ్రామంలో రెండు వర్గాలుగా ప్రజలు విడిపోయి గొడవపడి కొట్టుకోవడం తో జైలుకు కూడా పోయారని, కాబట్టి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. గ్రామంలో శాంతియుతంగా వుండాలని, ఏదైనా సమస్య వస్తే చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలి తప్ప వేరే రకంగా పోకూడదని, సూచించారు. ఇందులో భాగంగా కర్ణాటక మద్యం అమ్ముతఉన్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేశారు.

ప్లాస్టిక్ భూతం చేతచిక్కిన పచ్చని పల్లెలు

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

సేకరించిన ప్లాస్టిక్‌ను చూపుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు..

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా దత్త గ్రామం కొంతానపల్లిలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను సేకరించే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయణ, జి కోదండరాములు మాట్లాడుతూ ఈరోజు పచ్చని పల్లెలను ప్లాస్టిక్ భూతం పట్టుకుని పీడిస్తునన్నదని గ్రామాల్లో వీధులు చాలా వరకు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో కనిపిస్తున్నాయని ఇది చాలా బాధాకరమని, మన నిర్లక్ష్యం మన సోమరితనం దీనికి కారణమన్నారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను గృహాల్లో చెత్త కుండీలు ఏర్నాటు చేసుకుని వాటిని అందులో వేయడం అలవాటుగా చేసుకోవడం మంచిదన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంమలోని వీధులన్ని తిరిగి ప్లాస్టిక్‌ని సేకరించి ఊరి పారిశుద్ద కార్మికుడు తిప్పేస్వామికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ పుర ప్రజలను ఉద్దేశించి ప్లాసస్టిక్ వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేసి వీధులను అపరిశుభ్రం చేస్తే గ్రామం రోగాలకు నిలయం అవుతుందని కాబట్టి ప్రజలు పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వాలంటీర్లు ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఊరిప్రజలు హనుమంతప్ప, రమేష్, మల్లేష్, ఆటో అనిల్, వడికప్ప, యన్‌టిఆర్‌లు సంఘీభావం తెలిపారు. ఊరి సర్పంచ్ విశ్వనాథ్‌రెడ్డి ఫోన్ ద్వారా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లకు, వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు.

విజయవాడ వరద బాధితులకు సహాయర్థం

ఎమ్మెల్యే స్పూర్తితో కుర్లపల్లి యువత రూ16,800విరాళం..

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే సురేంద్రబాబుకి విరాళం అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామ యువత శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబుని ఆదర్శంగా తీసుకుని విజయవాడ వరద బాధితుల కోసం రూ.16,800 విరాళాలు సేకరించి ఎమ్మెల్యే చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వరద బాధితుల కసోం నేను సైతం అంటూ యువకులు కూడా స్పందించడాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుర్లపల్లి గ్రామ యువత మధు, గోపినాథ్, గజేంద్ర, పవన్, రాము, మనోజ్, సూర్య మరియు గ్రామ పెద్దలు ఉన్నారు.

100 రోజుల్లో ప్రజా సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఆలయంలో హారతి అందుకుంటున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే ప్రజా సంక్షేమ పాలన తీసుకువచ్చిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మరకుంటవల్లి గ్రామంలో వెలసిన శ్రీకుంటెమ్మ దేవి దేవర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 5 యేళ్ళలో విధ్వంసక పాలన కొనసాగిందని, చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అనతి కాలంలోనే అనేక సంక్షేమకార్యక్రమాలు అమలు చేస్తూ దిగ్విజయంగా 100 రోజులు పూర్తీ చేసుకుందన్నారు. వచ్చే 5యేళ్ళలో హామీలను తూ.చ.తప్పకుండా అమలు చేస్తామని, ప్రజల మద్దతు తమ ప్రభుత్వానికి ఉన్నంత కాలం రాష్ట్రంలో ఆదర్శ పాలన కొనసాగుతుందన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిచి మిగిలిన అభివృద్ధి చెందని రాష్ట్రాలకు ధీటుగా నిలుస్తుందన్నారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రత్యేక పూజలునిర్వహజంచారు. ఈ కుంటుమ్మ మహోత్సవాలకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తెదెపా నాయుకలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మాజీ మంత్రిలకు ఘనంగా స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

హిందీ దివస్‌లో ఉపాధ్యాయుడికి సత్కారం

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

సత్కారం అందుకుంటున్న ఉపాధ్యాయుడు ఎ.దాదాపీర్

ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో హిందీల్లో అపార సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను మధుబన్ పబ్లికేషన్ వారిచే ప్రతి యేటా ప్రత్యేకంగా సత్కరించడం జరుగుతుంటుంది. ఈ మేరకు బెంగుళూరులోని భారతీయ విద్యాభవన్ నందు 2024 సెంబర్ 20వ తేదిన జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తచెరువుకు చెందిన మిందీ ఉపాధ్యాయుడు ఎ.దాదాపీర్‌ను ఘనంగా సత్కరించారు. దాదాపీర్ రాప్తాడు మండలం, గొల్లపల్లి గ్రామాంలోని మాంటిస్సోరి ఎలిట్ పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు. మన రాష్ట్రం నుండి ఇరువురు ఉపాధ్యాయులకు ఎంపిక చేయగా, వారిలో దాదాపీర్ ఒకరు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణాది రాస్ట్రాల ప్రైవేటు హిందీ ఉపాధ్యాయులుహర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి-సంక్షేమం దిశగా కళ్యాణదుర్గం నియోజకవర్గం -హోర్డింగ్ ఆవిష్కరణ

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సమావేశంలో ప్రసంగిస్తున్న నారాలోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు అనంద్‌రెడ్డి,సీనియర్ నాయకులు

నియోజకవర్గంలో అభివృద్ధి-సంక్షేమం నమాంతరంగా చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు కృషికి ప్రజల మద్దతు కోసం కళ్యాణదుర్గం-మన సురేంద్రబాబు అనే హోర్డింగ్‌ను సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున అవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి నారా లోకేష్ అభిమానసంఘం జాతీయ అధ్యక్షులు అనంద్‌రెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ మంగళగిరిలో నారా లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి-సంక్షేమం సమాంతంగా సాగేందుకు ప్రణాళిక సాగుతోందని, అదే తరహాలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే సురేంద్రబాబు అధ్వర్యంలో సాగాలనే లక్ష్యంతో ప్రజా చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి సాగాలని ఆకాంక్షించారు. ప్రధాన వ్యాపార కేంద్రాల నిర్వాహకులు ఎవరైనా కోరుకుంటూ వారి ఫోటో పేరుతో కూడిన హోర్డింగ్‌లను ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా మోరేపల్లి మల్లికార్జున, మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు మాట్లాడుతూ హోర్డింగ్‌లో లోకేష్ ఫోటోతో పాటు పార్టీ వ్యవస్థాపక అధినేత ఎన్‌టిఆర్,పార్టీ అధ్యక్షులు చంద్రబాబు ఫోటోలు కూడా పొందుపరచాలని సూచించారు.చాలా సందర్భాల్లో ఫోటోల కారణంగా ఘర్షణలు జరిగిన సందర్భాలను గుర్తు చేసారు. మహిళా ప్రతినిధులు అరుణ,ప్రియాంకలు మాట్లాడుతూ అమిలినేనంటే అభివృద్ధి, సురేంద్రబాబంటే సంక్షేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు,శ్రీ అక్కమ్మ దేవాలయ మాజీ చైర్మన్ గొర్లు గొవిందు,ఒంటిమిద్ది సత్తి,మోరేపల్లి గోవిందరెడ్డి,గోళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీ నెరవేర్చేందుకు సొంత ఖర్చుతో సిమెంట్ రోడ్డు

- రోడ్డును ప్రారంభించి దాత వెంకటరామప్పను అభినంధించిన మంత్రి సవితమ్మ

గోరంట్ల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రోడ్డు వేసిన దాతను సన్మానిస్తున్న మంత్రి సవితమ్మ

మండలంలో శివాల యం కాలనీలో తెలుగు దేశం పార్టీ నాయకులు వెంకటరామప్ప తెలుగుదే శం పార్టీ అధికారంలోకి వస్తే సొంత నిధులతో సిసి రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గత నెల క్రితం మంత్రి సవితమ్మ చేతుల మీదుగా భూమిపూజ చేశారు. అదేవిధంగా సిసి రోడ్డు పూర్తి కాగా రోడ్డును ఆదివారం మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ వెంకటరామప్పను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచు కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, మాజీ వైస్ఎంపిపి చింతా భాస్కర్‌రెడ్డి, కట్ట రామచంద్ర, బెల్లాలచెరువు చంద్ర, మనోహర్, పసుపులేటి శ్రీనివాసులు, ఉమర్‌ఖాన్, సుబ్బారెడ్డి, జయరాం, కిషోర్‌రాయల్, బొబ్బిలి రాము, తదితరులు పాల్గొన్నారు.

బైరవాణి తిప్ప ప్రాజెక్టుకు నీటిని అందించి రైతులను ఆదుకోండి

రాయదుర్గం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యేలు

నియోజకవర్గంలో ఉన్న బైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలను అందించి కళ్యాణదుర్గం, రాయ దుర్గం నియోజ కవర్గాల రైతులను ఆదుకోవాలని రాయ దుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబులు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు జీడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించడానికి వచ్చిన తరుణంలో ఇరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఆయనకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ బైరవాణితిప్ప ప్రజెక్టుకు కృష్ణ జలాలు ద్వారా కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాలను ఆదుకోవాలన్నారు. గతంలో మన పార్టీ నారా లోకేష్ కూడా బైరవాణితిప్ప ప్రాజెక్టుకు పూర్తి చేస్తామని నియోజకవర్గాల ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రానికి పోలవరం ఎలాగో కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల ప్రజలకు బిటిపి జీవనాడి లాంటిదని, నీరుపేద రైతులకు ఈ ప్రాజెక్టును ఎంతో ఉపయోగపడుతుందని, దానిని దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

తగ్గేదే లే అంటూ చెట్లు నరుకుతున్న పుష్పా కేటుగాళ్లు

- డిప్యూటి సీఎం ఒక పక్క మొక్కలను నాటిస్తుంటే
- ఉన్న చెట్లను నరికి సోమ్ములు చేసుకుంటున్నారు.
- చోద్యం చూస్తున్న ఆటవిశాఖ అధికారులు
- చెక్‌పోస్టులో మామూలుతో ముందుకెళుతున్న లారీలు

కణేకల్లు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

లారీలో తీసుకువెళుతున్న దుంగలు

రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివవాసులు ఆధ్వర్యం లో హరితాంధ్రప్రదేశ్ పేరుతో లక్షలాది మొక్కలను నాటారు. కోట్ల రూపాయలను ఖర్చుచేసి దాని సంరక్షణ చేశారు. ఆనాడు నాటిన మొక్కలు నేటి వృక్షాలుగా మారి నీడను మంచి ఆహ్లాదకర గాలిని వాతావరణా న్ని సృష్టిస్తున్నాయి. కొందరు పుష్పా లాంటి కేటుగాళ్లు గుమ్మగట్ట తదితర మండలాల్లో ఏదేక్షంగా చెట్లున్నరికి పబ్లిక్ గా లారీల్లో వేసుకొని కర్ణాటక తరలిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కణేకల్లు మండలంలో మంగళవారం నరికిన చెట్ల దుంగతలను లారీలో వేసుకొని కణేకల్లు మీదుగా వెళ్లిపోయింది. ఎటు చూసినా చెక్కు పోస్టులు ఉండడం వలన చెక్‌పోస్టులు కల్లుకప్పి పోయే పరిస్థితి లేదు. చెక్‌పోస్టులో కొందరు మామూలు మత్తులో డబ్బులు తీసుకొని బార్డర్ దాటిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పారెస్ట్ అధికారులు ఇసుక మీద పై ఉన్న శ్రద్ద చెట్లను సంరక్షించడంలో చూపడం లేదని బహిర్గతంగా తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిరోజు అధికారులు మొక్కలు నాటుతూ ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కొందరు కేటుగాళ్లు చెట్లను నరికి కర్ణాటకకు తరలిస్తు సొమ్ములు చేసుకుంటున్నారు. రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు దీనిపై శ్రద్ద వహించి చెట్లను రక్షించేందుకు ప్రణాళికతో అధికారులను సమయత్వం చేసి తెలుగుదేశం పార్టీ హయాంలో నాటిన చెట్లను రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారఉ. వాతావరణం కాలుష్యం అవుతుందని మనకి ఆక్సిజన్ కావాలంటే మొక్కలు నాటాలని ప్రభుత్వం ఏదో ఒక కార్యక్రమంతో నెత్తినోరు కొట్టుకుని చెబుతున్న కొందరు చెట్లు నరికి ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఈ తతంగ మంతా అధికారులు చూస్తూ ఉంటున్నారని మండల వ్యాప్తంగా చర్చంసనీయంగామారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మొక్కలు నాటడం కన్నా చెట్లను సంరక్షించడం ఎంతో అవసరం ఉందని తెలుస్తోంది.

నిమ్మల శ్రీధర్ ఇంట తేనేటి విందులో మంత్రి

గోరంట్ల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఎపిటిఎఫ్ జిల్లా మహా సభలు విజయవంతం

మాట్లాడుతున్న వక్తలు

ఉత్తమ టీచర్లను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) 80 వసంతాలు 20వ అనంతపురం జిల్లా విద్యా వైజ్ఞానిక మహా సభలు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీని వాసరెడ్డి అధ్యక్షతన నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌నాయక్ నేతృత్వ ంలో జెండా వందనంతో అతిథుల ఆహ్వానంతో సభ ప్రారంభించారు. తరువాత జరిగిన సభ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం తెలుగు ప్రొఫెసర్ జి.బాలసుబ్రహ్మణ్యం ఉపాధ్యాయ అస్తి త్వం-నాడునేడు అనే అంశంపై మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు అనధికార శాసన కర్త అని, ఉపాధ్యాయుడు మీద నమ్మకంతోనే ఈ దేశం ముందుకు అడుగు లేస్తోందని, తరగతి గది ఏ దేశానికైనా ఎనలేని పెట్టుబడి అని ప్రభు త్వ బడి ప్రజాస్వా మ్యానికి పునాది అని, ప్రభుత్వ బడుగులు ప్రజలవి, ప్రైవేటు బడులు వ్యక్తులవి, ప్రజల బడులను కాపాడాలని, దళిత బహు జనుల పిల్లల విద్యాని లయాలు నిరాదరణకు గురి అవుతున్నాయని, వాటిని కాపాడటంలో ఏపిటి ఎఫ్ లాంటి ఉద్యమ సంస్థలు ఎంతో అవసర మని, ఉపాధ్యాయులు మరో బ్రహ్మలని, సమాజ నిర్మాతలని కొనియాడారు. ముఖ్య అతిథి డాక్టర్ రవి శ్రీనివాస్ పిల్లల్లో విపరీత ధోరణిపై మాట్లాడుతూ.. బాల్యము చాలా విలువై ందని, అయితే ఆ బాల్యము నైతిక విలువలతో కూడిన వికాసం జరగాలని, టివి సీరియల్‌లో మొబైల్‌ఫోన్ తదితర అంశాలు బాల్యాన్ని విపరీత ధోర ణులు వైపు తీసుకెళ్తున్నాయని, దాని నుంచి భావి భారత భాగ్య విధాతలైన విద్యార్థులను కాపాడడంలో తల్లిదండ్రులు, ఉపా ధ్యాయుల పాత్ర కీలకమని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యుల తల్లిదండ్రు పిల్లల ను మెరుగైన జీవితం వైపు నడిపించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకొని, ఈ దేశంలో సమాజ నాయకులు ఉపాధ్యాయులు అనే గౌరవాన్ని నిలబెట్టు కోవాలన్నారు. రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ.. ఉపాధ్యాయ ఉద్యమాన్ని పెడధోరణి పట్టించే రాజ కీయ పార్టీల మాయలో ఉపాధ్యాయులు పడరాదని, సమాజ శ్రేయస్సుకు పాటుప డాలని వివరిం చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. 80 సంవత్సరాల క్రితం ప్రారంభమై నిరంతరము ఉపాధ్యాయ సంక్షేమంతో పాటు విద్యా వ్యాప్తి సమాజ శ్రేయస్సు లక్ష్యాలుగా ముందుకు సాగుతున్న ఎపిటిఎఫ్ రాష్ట్ర పోరాట సం ఘంగా ముందు వరుసలో ఉందని అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో విజయగనరంలో జరిగే రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహా సభలను ఇదే స్ఫూర్తితో విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రఫి మా ట్లాడుతూ.. సంఘ నిర్మాణం, సంఘ బలోపే తమే ధ్యేయంగా ఫెడరే షన్ సభ్యులు, కార్యకర్తలు పని చేయాలని, సంఘ భావజాలాన్ని ముందుకు తీసు కెళ్లటలో ప్రతి కార్యకర్త పని చేయాలని తెలియజేశారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.

జిల్లా మహా సభ తీర్మాణాలు : దుర్మార్గమైన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలి, ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలి, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి న ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి, పిఆర్‌సి కమిటీని నియమించాలి వెంటనే ఐఆర్ ప్రకటించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.వరప్రసాద్, ఐఫియా కమిటీ సభ్యులు సత్యప్రసాద్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు వెంకటరెడ్డి, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, అసోషియేషన్ అధ్యక్షులు పోతులయ్య, అదనపు కార్యదర్శి ఆంజినేయులు నాయక్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు అశోక్‌నాయక్, ఏపిటిఎఫ్ 1938 సీనియర్ ఉద్యమకారులు గంధం శ్రీనివాసులు, రవిచంద్ర, రాష్ట్ర జిల్లా నాయకులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, మండల కమిటీ సభ్యులు, ఫెడరేషన్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పర కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- కులస్థుల అభ్యున్నతికి పాటుపడుదాం - ఉప్పర సంఘం అధ్యక్షులు చిలకల రాజగోపాల్

పామిడి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప్ప ర కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సి న అవసరం ఎ ంతైనా ఉందని ఉప్పర సంఘం అధ్యక్షులు చిలకల రాజగోపాల్ పేర్కొన్నారు. పట్ట ణంలో ఆదివారం జరిగిన ఉప్పర కులస్థుల సమావేశంలో స్థానిక శ్రీ సా యి ఆసుపత్రి నిర్వాహకులు చిలకల రాజగోపాల్‌ను ఆ సంఘం అధ్యక్షులుగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వెంకట నారా య ణ, మస్తానయ్య, దేవరపల్లి సూరి, అధ్యక్షులుగా చిలకల రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్ర, ఉపాధ్యక్షులుగా లీల మనోహర్, హరి కృష్ణ, కార్యదర్శిగా దేవరపల్లి రామకృష్ణ, వెంకటరాముడు, ఓబుళపతి, దేవ రాజు, ట్రెజరర్ విశ్వనాథ్ వంగనూరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంద ర్భంగా చిలకల రాజగోపాల్ మాట్లాడుతూ.. పట్టణంలో ఉప్పర కుల స్తుల ఆరాధ్య దైవమైన భగీరథుని విగ్రహాన్ని నెలకొల్పాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంని కోరతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్ప థాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మానవునిగా జన్మించిన ప్రతి ఒక్కరూ విలువలతో జీవించడం చాలా అవసరమని, సంపాదన శాశ్వితం కాదని సం తోషంగా జీవించటమే ముఖ్యం అన్నారు. జీవితంలో ఎంత సంపాదిం చాం అన్నది ముఖ్యం కాదని సంపా దించిన దానిలో కొంత ఆపదలో ఉన్న వారికి సేవా కార్యక్ర మా లకు ఉపయోగిస్తూ సహాయ గుణాన్ని అలవర్చు కుంటే పుణ్య ఫలం సిద్ధిస్తుందని తద్వారా నలుగురికి సహాయం చేశామ న్న సంతృప్తి ఇస్తుం దన్నారు. సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజాభ్యున్నతికి పాటు పడతా మని తెలిపారు. సగర ఉప్పర కులస్థుల అభి వృద్ధే మా లక్ష్యం అని నన్ను అధ్యక్షులుగా ఎను న్నకున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడిం చారు. అనంతరం అధ్య క్షులుగా ఎన్నికైన చిలకల రాజగోపాల్‌ను కులస్తులు ఘనంగా సత్కరించి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కులస్తుల సంక్షేమం వారికి నామినేటెడ్ పోస్టుల్లో ప్రధా న్యతను కల్పించే విధంగా ముందుకు సాగుతూ ఆయన మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

చిలకల గోపాల్‌ను ఉప్పర కులస్థులు సన్మానిస్తున్న దృశ్యం

మున్సిపల్‌కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

- ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరపాలక సంస్థలో దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్‌గా నూతనంగా బాధ్యత లు తీసుకున్న నాగరాజుని ఎపి మున్సిపలవ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటి యుసి)గా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న కార్మికులకు అవసరానికి తగ్గట్టుగా పనిముట్లు ఇవ్వాలన్నారు. చనిపో యిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకుని వారికి రావాల్సిన ఇపిఎఫ్, ఇఎస్ఐ, బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలన్నారు. ఇంజి నీరింగ్ కార్మికులకు వేతనాలు తక్కువ ఇస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి వస్తు న్న సంక్షేమ పథకాలు పోయిన ప్రభుత్వం నిలుపుదల చేసింది. ఈ ప్రభు త్వం తిరిగి ఇవ్వాలన్నారు. మున్సిపల్ స్కూల్స్ పని చేస్తున్న స్వీపర్లు, వాచ్‌మెన్లకు బకాయి ఉన్న వేతనాలు వెంనటే చెల్లిస్తూ నే రుగా కార్మికుల ఖాతాల్లోకి వేత నాలు జమా చేయాలన్నారు. కా ర్మికుల సమస్యలు త్వరితగ తిన పరిష్కరించాలని లేని పక్షంలో ఉ ద్యమానికి శ్రీకారం చుడతామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటి యుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, నాయకులు శివకృష్ణ, రఫి, ఎర్రప్ప, శం కర్, అసేన్, నాగభూషణ, వెంకటరాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నగరాభివృద్ధి చేసిన ఘనత అనంతదే..

- అనంతను విమర్శించే నైతికత దగ్గుపాటికి లేదు - కార్పోరేటర్ నరసింహులు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత అనంత వెంకటరామిరెడ్డికి మాత్రమే దక్కుతుందని నగర కార్పోరేటర్, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నల్లమీద నరసింహులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గపాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అర్బన్ నియో జకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రధాన రహదారుల అభివృద్ధి పంగల్ రోడ్డు నుంచి బళ్లారి సర్కిల్ వరకు 4 లైన్ రోడ్డు నిర్మాణం, టవర్‌క్లాక్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం, రైల్వే అండర్‌పాస్ నిర్మాణంతోపాటు ప్రతి డివిజన్ లోని రూ.3 నుంచి 10 కోట్ల వరకు వెచ్చించి అభివృద్ధి చేసిన ఘనత అనంత వెంకటరామిరెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. 100 రోజుల టిడిపి పాలనలో ఎమ్మెల్యే దగ్గపాటి ప్రసాద్ చేసింది ఏమైనా ఉంది అం టే నగరంలో క్లబ్‌లో పేకాట ఆడిస్తామనడం, రూ. 99కె మద్యం అందిస్తామని మాట్లాడటం మాత్రమే అన్నారు. నగరంలో ఎన్ని డివిజన్లు ఉన్నాయి. డివిజన్‌లో ఉన్న టిడిపి కార్యకర్తలు ఎవరో ముందు ఎమ్మెల్యే దగ్గపాటి అవగాహన పెంచుకోవానలి ఆయన సూచించారు. చం ద్రబాబు ఇచ్చిన అవద్దపు హామీల వల్లే ఎమ్మెల్యే గా దగ్గపాటి గెలిచారని గుర్తించుకోవాలన్నారు. చ ంద్రబా బు తరహాలోనే ఎమ్మెల్యే దగ్గపాటి ప్రజ లను డైవర్స్ చేసేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మె ల్యే దగ్గపాటి ప్రసాద్ తన సాయిని గుర్తించి మాట్లాడాలని ఆయన సూచించారు.

కార్పోరేటర్ నరసింహులు

ఎపి హెచ్ఎంఎస్ఎ జిల్లా కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవం

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి

ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సమావేశ భవ నంలో ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోషియేషన్ ఎన్నికలు నిర్వజరిగింది. ఈ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయ.ఇ చిత్తూరు జిల్లా ఎపి హంస అధ్యక్షులు ఆర్.రాజా ఎన్నికల అధికారిగా, ఎం.పామన్న పరిశీల కులుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గం ఎస్.ఎండి షఫీవుల్లా జిల్లా అధ్యక్షుడు, ఎస్. వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి, పి.లక్ష్మి అసోషియేషన్‌ప్రెసిడెంట్; ఉపా ధ్య క్షులుగా జి.సుజాత, ఎ.రవీంద్ర ఎంపిహెచ్ఎస్, పి.నాగలక్ష్మి, దేవి, కె.అరు ణకుమారి , ట్రెజరర్‌గా ఈశ్వరయ్య, వెంకటకృష్ణ మూర్తి, జాయింట్ సెక్రెట రీలుగా పి.లత, రాఘవేంద్రరెడ్డి,, వాణజనాయుడు, ఎం.నాగలక్ష్మి, ఆర్గనై జింగ్ సెక్రెటరీగా మహేం ద్ర బాబు, మహిళా విభాగ సెక్రె ట రీగా పద్మ, పబ్లిసిటీ సెక్రె ట రీగా పద్మావతి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భ ం గా జిల్లా అధ్యక్షులుగా ఎన్ను కో బడిన ఎస్ఎండి షఫీ తన ఎంపి కకు సహకరించిన ప్రతి ఒక్కరి కీ, రాష్ట్ర అధ్యక్షుడు ఆరవపాల్‌కి కృతజ్ఞతలు తెలి పారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలుకా అధ్యక్ష, కార్యదర్శిలు, జిల్లా నాయకులు కోకి ల చాముండేశ్వరి పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

.ప్రభుత్వ వైద్య సేవలతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం

- అమ్మ టీం ఆధ్వర్యంలో ఎస్‌విఎస్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిభిరం

- ఖరీదైన పరీక్షలు,చికిత్సలు ఉచితంగా అందించడం అభినందనీయం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

.పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకొచ్చి వైద్య సేవలందిస్తోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ వైద్య సేవలతోపాటు ప్రైవేట్ ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల సేవలు కూడా అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఆదివారం నగరంలో అమ్మా టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని దగ్గుపాటి ప్రారంభించారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహఖ కార్యదర ఇశ జక్కీవుల్లాతోపాటు పలువురి ఆధ్వర్యంలో ఈ వైద్య శిభిరంలో పాల్గొన్నారు. ఎస్‌విఎస్ ఆసుపత్రి సహకారంతో అమ్మ టీం అధ్యక్షులు షేక్షావలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబజరంలో అనేక రకాల పరీక్షలతోపాటు ఉచితంగా వైద్యం, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. అమ్మ టీంని అభినందించారు. ఈ కార్యక మంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూపర్ మహ్మద్, టీడీపీ మైనార్టీ సెల్ కార్పోరేటర్ పావురాల చంద్రశేఖర్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు, మైనార్టీ నాయకులు సాధిక్, డిష్ ప్రకాష్, అమ్మ టీం సభ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఉద్యోగం ఒక చోట...విధులు మరొక చోట...!

ఎలాంటి డిప్యూటేషన్ ఆర్డర్ లేకుండానే దర్జాగా విధులు - తెలిసినా పట్టించుకోని ఉన్నతాధికారులు - ఇది ఎన్‌జిపిసిలోని సూపరింటెండెంట్ల తీరు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆ ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు సూపరింటెండెంట్లుగా పదోన్నతిపై మరొక చోటకు బదిలీ అయ్యారు. కానీ అక్కడ విధులు నిర్వర్తించకుండా...మరొక చోట విధులు నిర్వర్తిస్తుండటం విశేషం. అందుకు ఎలాంటి డిప్యూటేషన్ ఆర్డర్ కూడా లేకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న గోవిందమ్మ, అన్వర్ భాషా దాదాపు రెండేళ్ల క్రితం సూపరింటెండెంట్‌గా పదోన్నతి పై అదే శాఖ పరిధిలో ఉన్న ఎన్‌జిపిసి (కుట్టు శిక్షణ, దుస్తుల ఉత్పత్తి కేంద్రం)కు బదిలీ అయ్యారు. నిబంధనల ప్రకారంగా ఆ ఇద్దరు సూపరింటెండెంట్లు ఎన్ జి పిసి మేనేజర్‌తో కలిసి విధులు నిర్వర్తించాల్సివుంది. కానీ సూపరి ంటెండెంట్ అన్వర్‌భాషా ప్రతి రోజు ఎన్‌జిపిసిలోని అటెండెన్స్‌లో సంతకాలు చేసి అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయానికి వెళ్ళి అక్కడ ఎలాంటి వర్క్ అలాట్‌మెంట్ లేకపోయినప్పటికీ విధులు నిర్వర్తి స్తున్నారు. మరొక సూపరింటెండెంట్ గోవిందమ్మ అయితే ఎన్‌జిపిసికి వెళ్ళ కుండా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలోని అటెండెన్స్‌లోనే సంతకాలు చేస్తూ, అక్కడే ఎలాంటి వర్క్ అలాట్‌మెంట్ లేకపోయినప్పటికీ ప్రతి రోజు విధులు నిర్వర్తిస్తున్నారు. ఆ ఇద్దరు సూపరిం టెండెంట్లు సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో పనిచేయడానికి ఎలాంటి డిప్యూటేషన్ ఆర్డర్, బదిలీ ఆర్డర్ లేకపోయినప్పటికీ విధులు నిర్వహిస్తుండటం గమనార్హం. ఈ విషయం ఆ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి తెలుసు. అయినా కూడా సంబంధిత అధికారులు ఆ ఇద్దరు సూపరింటెండెంట్లు ఇక్కడ ఎందుకు పని చేస్తున్నారని కనీసం అడగకపోవడం వారి నిర్లక్ష్యానికి నిద ర్శనం. ఆ ఇద్దరు సూపరింటెండెంట్లకు జిల్లా పరిషత్ కార్యాలయంలో జీతాలు మంజూరు చేస్తారు. ప్రతి నెల అటెండెన్స్ జిరాక్సు లు పంపించి జీతాలు మంజూరు చేయించు కుంటున్నారు. కనీసం జెడ్పీలోని సంబంధిత అధికారులు కూడా మహిళా సూపరింటెండెంట్ పోస్టి ంగ్ ఆర్డర్ ఎక్కడ వుంది, అటెం డెన్స్ ఎక్కడి నుంచి పంపిస్తు ందోనని, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాల యంలో పనిచేయ డానికి ఏమైనా డిప్యూటేషన ఆర్డర్ ఉందా? అని అడగకుండా, కనీసం చూడకుండా జీతాలు మంజూరు చేస్తుండటం గమనా ర్హం. ?ఇలా ఆ సూపరింటెండెంట్లు దాదాపు రెండేళ్లుగా ఒక చోట పోస్టి ంగ్ తీసుకొని, మరొక చోట విధు లు నిర్వహిస్తుండటం విశేషం. కనీ సం ఇప్పటికైనా సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్ అధికారులు నిర్లక్ష్యం వీడి ఆ ఇద్దరు సూపరి ంటెం డెంట్లకు పోస్టింగ్ ఎక్కడ ఇచ్చారు, ఉద్యోగం ఎక్కడ చేస్తు న్నారో అన్న విషయంపై విచారణ చేసి పోస్టింగ్ ఆర్డర్ ప్రకారంగా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

ఎన్‌జిపిసి

సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం

ఆ విషయం నాకు తెలియదు : ఎస్సీ వేల్ఫేర డీడీ ఖుష్బూ కొఠారి

ఎన్‌జిపిసిలో పనిచేయాల్సిన సూపరింటెండెంట్లు అన్వర్‌భాషా, గోవిందమ్మ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో ఎలాంటి డిప్యూ టేషన ఆర్డర్ లేకుండా పనిచేస్తున్నారన్న విషయం నాకు తెలియదు. దీనిపై పూర్తిగా తెలుసుకొని తదుపరి చర్యలు తీసుకుంటాము.

రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

మృతదేహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

మృతుల కుటుంబాలను ఓదార్చుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రభాతవార్త అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 22

గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు కుటుంబాలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాతిప్రసాద్ అండగా నిలిచారు. బుక్కరాయ సముద్రం మండలం దయ్యాలకుంటపల్లి సమీపంలో లారీని ఇన్నోవా వాహనం ఢీ కొన్న సంఘటనలో నలుగురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా అనంతపురం నగరంలోని నారాయణపురం పంచాయితీకి చెందిన వారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రాసద్ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మృతదే శాలను పరిశీలించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబాలను ఓదార్చారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరో వైపు రోడ్డు ప్రమాదం ఎలా జరిగిందన్న విషయంపై పోలీ సులను అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం వెంటనే పూర్తి చేసి కుటుం బాలకు మృత దేహాలను అప్పగించాలని దగ్గుపాటి సూచించారు. అంత్యక్రియల కోసం భాధి త కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. అమ్మమ్మ వాళ్ల ఇంటికి వెళ్తూ. . ఇలా టిడిపి కార్యకర్తలు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందాల్సిన సాయాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. వారి కుటుంబాలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రెండోరోజు కొనసాగిన డాక్టర్ల నిరసన దీక్ష

- జీవో నెంబర్ 85ని వెంటనే రద్దు పరచాలి

- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి

.ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్ 85కి వ్యతిరేకంగా అనంతపురం జిల్లాలో 55 ప్రా థమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులు గత ఆరు రోజులుగా తమ విధులను బహిస్కరించి తమకు వ్యతిరేక ంగా ఉన్న జీఓ నెంబర్ 85 రద్దు పరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ధర్నాలో జిల్లా లోని 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న 110 మంది ప్రభుత్వ వైద్యులు పాల్గొని జీవో నెంబర్ 85 రద్దు చేయాలని, ఇతర సమస్యలైనటు వంటి టైం బాండ్ ట్రైబల్, ప్రమోషన్లు, ట్రైబల్, ఎఫ్‌డిపి అలవెన్స్ కొరకు, 2020 బ్యాచ్ సోషల్ ఇంక్రిమెంట్ కొరకు జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రంలో తమ నిరసనను శాంతియుతంగా వ్యక్త పరిచారు. ఈ నిర సన కార్యక్రమానికి వైద్య శాఖ వివిధ సంఘాలు మద్దతు తెలియజేశారు. ఈ నిరసన కార్యక్ర మానికి ప్రభుత్వ అధికారులు ఒప్పుకునే వరకు చేస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

నిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్లు

తహశీల్దారు కార్యాలయంలో పలువురు ఉద్యోగులు బదిలీ

శింగనమల,

సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సాధారణ బదిలీల్లో భాగంగా తహశీల్దారు కార్యాలయంలో విదు లు నిర్వహిస్తున్న పలువురు ఉద్యో గులు బదిలీ అయ్యారు. డిటిగా ఉన్న ప్రకాష్ రావు అనంతపురం అర్బన్‌కు బదిలీ అయ్యారు, ఆ యన స్థానానికి తాడిపత్రి తహశీ ల్దారు కార్యాలయంలో డిటిగా విధులు నిర్వ హిస్తున్న ఎం.ఆంజినేయ ప్రసాద్‌ను నియమించారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న బి.రామకృష్ణను జిల్లా సివిల్ సప్లై కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో రాయదుర్గంలో విధులు నిర్వహిస్తున్న బి.అబిబా బానుబి నియమించారు. శింగనమల ఆర్ఐగా విధు లు నిర్వహిస్తున్న హను మాన్ ప్రసాద్ బెలుగుప్ప మండలానికి వెళ్లారు. మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న గోవిందరాజులు ఆత్మ కూరు మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శింగనమల మండల సర్వేయర్‌గా శ్రీ సత్య సాయి జిల్లా కనగానపల్లి మండలం సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.కిషన్ వరకు మార్‌ను నియమించారు. గార్లదిన్నె మండల కేంద్రం సచివాలయం-1లో విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న వి.వెం కటమ్మ బది లీపై శింగనమల మండలం ఉల్లికల్లు సచివాలయం విఆర్ఓగా నియ మించారు.

తహశీల్దారు కార్యాలయం ఫైల్‌ఫోటో

ఎమ్మెల్యే శ్రావణిని కలిసిన బిజెపి నాయకులు గంగా రాజేష్

నార్పల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని ఆదివారం అనంతపురం నగర ంలోని క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతాపార్టీ యువ నాయ కులు గంగా రాజేష్

04ATP22_04ATP22.qxd 22-09-2024 PM 11:25 Page 1

ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

స్టిక్కర్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వమని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆది వారం నియోజకవర్గ పరిది లోని నార్పల మండలంలోని చామలూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన 250 మీటర్ల సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం కేసేపల్లి, దుగుమర్రి గ్రామ పంచాయితీలకు మంజూరు అయిన రెండు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. అనంతరం ఐసిడిఎస్ వారు నిర్వహించిన అన్న ప్రాస కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ.. నియోజ కవర్గ రైతుల ప్రజల సాగునీరు, తాగునీరు అవసరాల కోసం ఈ సారి 10 రోజుల ముందే హెచ్ఎల్సి కెనాల్‌కు నీరు విడుదల చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చామలూరు గ్రామంలో అభివృద్ధి కొరకు ఒక్క ఇటుక కూడా వేయలేదని ఆమె విమర్శి ంచారు. కూటమి ప్రభు త్వం వచ్చిన 100 రోజుల్లోనే సిసి రోడ్ల పనులకు నిధులు విడుదల చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలు సంతోషంగా ఉన్నారని, అభివృద్ధిని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి సీనియర్ నాయకులు ఆలం నరసనాయుడు, వెంకట నర్సా నాయుడు, జిల్లా మైనార్టీ అధికారి రామ సు బ్బారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

100రోజుల్లో ఏమిచేశామో చెప్పుకోవడంతో పాటు రానున్న రోజుల్లో ఏ కార్యక్రమాలు ప్రజలు కోరుకుంటున్నారో తెలుసుకోవడానికే ఇది మంచి ప్రభుత్వం

- ఐదేళ్లపాటు అన్ని వర్గాల ప్రజలను వేదించుకుతిన్న వైసిపి పార్టీ నాయకులు...ఎమ్మెల్యే కాలవ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

100రోజులోన్ల ఏమిచేశామో చెప్పుకోవడం తోపాటు రానున్న రోజుల్లో ప్రజలు ఏ కార్యక్రమాలను ప్రజలు కోరుకుంటున్నారో అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వచ్చినట్లు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 13వ వార్డులో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ సొమ్మును పెంచి లబ్దిదారులకు నెలనెల ఒకటవతేదీనే పెన్షన్‌ను అందజేస్తున్నామని తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్ మండలాల్లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని జీన్స్ గార్మెంట్ రంగంను పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. బిఫోర్ విధానం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా చంద్రబాబు వికసిత ఆంధ్రప్రదేశ్ సాధనగా ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఫించన్‌ను సొమ్మును పెంచుతామని హామీ ఇచ్చాడని, కానీ ఆ సొమ్మును పెంచుకుంటూ పోయాడ న్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మొదటి నెలలోనే రూ.7వేలు ఫించన్ అందించాడన్నారు. జగన్ మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనలో ప్రజలను వేదించుకు తిన్నాడని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలు ఏర్పా టు చేయడానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, పట్టణా ధ్యక్షుడు రాజు, మాజీ మున్సి పల్ వైస్ చైర్మెన్ కడ్డిపుడి మాహ బూబ్‌బాషా, తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మానాన్నల పేరిట పేదలకు వైద్యం ఓ వరం

- వెంకటలక్ష్మమ్మ, నూకల ఈశ్వరయ్యగుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోరంట్లలో ఉచిత మెడికల్‌క్యాంప్ - ఉచిత వైద్యం అందించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాంగుప్తా - ముఖ్యఅతిథిగా హాజరై క్యాంపును ప్రారంభించిన మంత్రి సవితమ్మ

మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

క్యాంపు నిర్వాహకుడు బలరాం గుప్తాను అభినందిస్తున్న మంత్రి

మెడికల్‌క్యాంపుకు హాజరైన జనం

గోరంట్ల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు వెంకటలక్ష్మమ్మ, నూకల ఈశ్వరయ్య గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం గోరంట్లలో ఉచిత మెడికల్ క్యాంపును మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాంగుప్తా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిసి సం క్షేమశాఖ, చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ ముఖ్యఅతిథిగా హాజరై మెడికల్ క్యాంపును ప్రారంభించారు.

ఈ సందర్భంగా వెంకటలక్ష్మమ్మ, నూకల ఈశ్వరయ్య గుప్తాల చిత్ర పటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సమాజంలో ఆర్యవైశ్యులు తమ సంపా దనలో కొంత భాగం ప్రజా శ్రేయస్సు కోసం ఖర్చు పెట్టడం అభినందనీయమన్నారు. ప్రధానంగా పేద ప్రజలకు ఉచితంగా ఖరీదైన వైద్యాన్ని అందించడం విలువ కట్టలేని సేవా భావమని కొనియాడారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వాహకులు బలరాంగుప్తా మం త్రిని శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. అనంతరం మంత్రి సవితమ్మ బలరాం గుప్తాను సన్మానిస్తూ పేదలకు అండగా నిలిచిన ఘనత నీదేనని అభినంది ంచారు. బెంగుళూరుకు చెందిన అష్టర్ బిహాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్యాం సుందర్, డాక్టర్ లోక్‌నాథ్ తమ సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్‌స్టోర్ శివ, బాలాజీ, శబరీస్, నందగోపాల్, సుకుమా ర్‌గుప్తా, కోర్నిపల్లి ఫణి, తిరుపాల్, తదితరులు వాలంటీర్లుగా సేవలందించారు.

ఐదు కొత్త తరం పంట ఉత్పత్తులను విడుదలచేసిన శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్

కొత్తతరం పంట ఉత్పత్తులను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

.డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్యొక్క విభాగం, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్, తమ నూతన పంట రక్షణ స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రీషన్ ఉత్తర్వులను విడుదల చేసిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బిజినెస్ హెడ్ సంజాయచ్చాబ్బరు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ ఆవిష్కరణల సరిహద్దులను శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ అధిగమిస్తూనే ఉందన్నారు. ఈ కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలు పెంపకం దారులు అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించే స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నడిపే అత్యాధునిక పరిష్కారాలతో సాధికారతకు కల్పించడానికి కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని హోటల్ మినర్వా గ్రాండ్, విజయవాడలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వినూత్న పరిష్కారాల ఆవిష్క రణ కార్యక్రమానికి ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖఫానెల్ భాగస్వాములు హాజరయ్యారు. తన క్రిమిసంహారక పోర్ట్ ఫోలియోను బలోపేతం చేయడా నికి, ప్రపంచంలో ఆవిష్కర ణ లతో రాణిస్తున్న కంపెనీల భా గస్వామ్యంతో కలిసి శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోన్, శ్రీరామ్ ట్రెక్స్ర్‌లను విడుదలచేసింది. ఈ శక్తివంతమైన క్రిమి సంహా రకాలు వరుస పంటలు, ఉద్యా న పంటలలో ఎక్కువగా కనిపిం చే రసం పీల్చే, ఆకు నమిలే పురుగుల నుంచి మెరుగైన పం ట రక్షణను అందించడానికి పేటెంట్ పొందిన సాంకేతికతలతో సూక్ష్మంగా రూపొందించబడ్డాయి. ప్రతిఘటన అభివృద్ధి తగ్గించడానికి రూపొందిచబడిన ఈ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన పంటలను అధజకదిగుబడులను ప్రోత్సహిస్తాయన్నారు.

కార్యకర్తల కుటుంబాలను పరామిర్శంచిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు

నల్లమాడ, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

నల్లమాడ మండలంలోని టిడిపి కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పరామర్శించి కొంత మేర ఆర్థిక సాయం అందించారు. మండలంలోని వెల్లమద్ది గ్రామానికి చెందిన చిన్నగోవిందు అనారోగ్యం కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతడిని పరామర్శిం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే వంకరకుంటలో టిడిపి కార్యకర్తగంగన్న భార్య పాముకాటుకు గురై మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకువ వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగాఉండాలని అండగా ఉంటామనిహామీ ఇచ్చి కొంత మేర ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశవరెడ్డి, సూరి రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మైలే శివశంకర్, దొన్ని కోట కేశవరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనంత అర్బన్ బ్యాంకు 108వ మహాజన సమావేశం

- ఖాతాదారుల సొమ్ముకు మేము ఎల్లవేళలా కాపలాదారులం - బ్యాంకు చైర్మన్ డాక్టర్ జెఎల్ మురళీధర్

మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్

హాజరైన ఖాతాదారులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఖాతాదారుల సొమ్ముకు మేము ఎల్లప్పుడూ కాపలాదారులుగా వ్యవహరిస్తామని అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ డాక్టర్ జెఎల్ మురళీధర్ స్పష్టమైన హామీ ఇచ్చారు. అనంతపురం కో ఆపరేటీవ్ అర్బన్‌బ్యాంకు 108వ మహాజనసభ సమావేశాన్ని అనంతపురం నగరంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు చైర్మన్ డాక్టర్ జెఎల్ మురళీధర్ అధ్యక్షత వహించగా వైస్‌చైర్మన్ వెంకట్రాది, గోల్డ్‌బాష, పాలకవర్గం సభ్యులు, బ్యాంకు సిఇఒ ఎం.విజయభాస్కర్ పాల్గొని 2023-24 సంబంధించిన వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇది సామాన్యుల బ్యాంకు అని ఈ బ్యాంకులో పేద మధ్యతరగతి కుటుంబాలకు అనేక వ్యాపార గృహ రుణాలు అందించామని భవిష్యత్తులో కూడా పేదవాడు సొంత ఇంటి నిర్మాణం కోసం మా బ్యాంకు గడప తొక్కిన వెంటనే సత్వరమే గృహ నిర్మాణానికి వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడతామన్నారు. అనంతలో జాతీయ బ్యాంకులకు ధీటుగా అర్బన్‌బ్యాంకు తమ సేవల ద్వారా అనంత జిల్లా ప్రజల మన్ననలు అహర్నిశలు శ్రమిస్తూ అనంతపురం అర్బన్ బ్యాంకును జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడానికి శ్రమిస్తామన్నారు. భవిష్యత్తులో మరొక ఐదు బ్రాంచ్‌లను ఏర్పాటు చేస్తామని అనంతపురం అర్బన్ బ్యాంకు సేవలు జిల్లా నలమూలలు అందిస్తామని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు బి.రమణయ్య, పి.కృష్ణకుమార్, జె.రామాంజినేయులు, ఎం.చంద్రశేఖర్, ఆర్.భాస్కర్, సుంకర రమేష్, చింతా భాస్కర్, మాజీ పాలకవర్గం సభ్యులు శ్రీరాములు, ఆసిఫ్ ఉద్దీన్, బ్యాంకు ఖాతాదారులు, డిపాజిట్‌దారులు, సభ్యులు పాల్గొన్నారు.

చెర్లోపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి నిమ్మల

- పెండింగ్ పనులకు నిధులు కేటాయించండి

- కదిరి పర్యటనకు వచ్చిన జల వనరుల శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే కందికుంట

రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రికి స్వాగ తం పలుకుతున్న ఎమ్మెల్యే కందికుంట

పట్నం సమీపంలో పొంగునూరు బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

కదిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పుంగునూరు బ్రాంచ్ కెనాల్‌కు వెళ్లే కృష్ణ జలాల కు సంబంధించి పట్నం సమీపంలో ఆదివారం రాత్రి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా మంత్రి కదిరి నియోజకవర్గంలో హం ద్రీనీవా పెండింగ్ పనులు ఎంత మేర ఉన్నాయి, ఎంత నిధులు అవసరం అవుతాయో హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కృష్ణ జలాలతో ఏఏ మండలాలకు సాగు, తాగు నీరు అందించ వచ్చు ఎన్ని చెరువులకు నీరు అందించే అవకాశం ఉందని ఆరాతీశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లా డుతూ.. రాయలసీమలో ఇరిగేషన్ వ్యవస్థ అంతానిర్విరామమై 20 సంవత్స రాలు వెనక్కి వెళ్లేపరిస్థితిఉందన్నారు. ఇందుకు ఉదాహరణ హంద్రీ నీవా మనం చూస్తున్నామని, ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 3, 850 క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో ఎత్తిపోతలకు శ్రీకారంచుట్టి దీనికి ముచ్చుమర్రిని సమాంతరంగా నిర్మాణం చేసి రాయలసీమలోనే నాలుగు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి హంద్రీనీవా ద్వారా తాగునీరు, సాగునీరు అందించాలన్న ఆలోచనతో పని చేశారన్నారు. కాలువలో ప్రసుత్తం 1800, 1900 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తున్న పరిస్థితినెలకొందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 3,800 క్యూసెక్కుల సామర్థ్యంలో నీరు వెళ్లాలని చేపట్టిన పనులను పూర్తి చేసి ఉంటే నేడు పూర్తిస్థాయి సామర్థ్యంతో కాలువను ఉపయోగించుకునే పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశంప్రభుత్వ హయాంలో హంద్రీనీవా సుజల స్రవంతికి సుమారు రూ.4వేల కోట్లు ఐదు సంవత్సరాల కాలంలో ఖర్చు పెడితే గత ప్రభుత్వ హయాంలో 500 కోట్లు కూడా ఖర్చు పెట్టలేని దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. 60 టీఎంసీల నీరు తీసుకోవాల్సిన హంద్రీనీవా కాలువ ప్రసుత్తం 20, 25 టీఎంసీలలు వాడుకోలేని పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిఇచ్చిన హామీల ప్రకారం పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మెయిన్ బ్రాంచ్ కెనాల్ విస్తరణ చేపట్టి పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవాను ఉపయోగించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయానలి ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల ప్రకారమే ఇరిగేషన్ అధికారులు, తాను హంద్రీనీవా మాళ్యాల నుంచి సుమారు 700 కిలోమీటర్ల కాలువను పరిశీలించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే చెర్లోపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించారు. చెర్లోపల్లి రిజర్వాయర్‌కి పూర్తి స్థాయిలో నీటిని అందించి కదిరి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు కేటాయించి అన్ని మండలాలకు తాగు, సాగునీరు అందించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధుల విడుదలకు కృషిచేస్తానని, నిధులను విడుదలచేసి పెండింగ్ పనులను పూర్తిచేసి మూడు మండలాలకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అప్పుల ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు అభివృద్ధివైపు నడిపిస్తున్నారు

- పంచాయతీలను నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌దే - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

నల్లమాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

అప్పుడు ఊబిలోకి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం నెట్టిందని అలాంటి తరుణంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి అటు అప్పులను కడుతూనే, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని పుట్టపర్తినియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండల పరిధిలోని వెళ్లమద్ది పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్యఅతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం 100 రో జులు పూర్తయినందున ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నువివ రించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ముఖ్యగా జగన్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నుముఖ్యమంత్రి రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. వచ్చే 5 యేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విదంగా టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకుం టున్నదని గత 5 యేళ్ళలో జగన్ ఒక్క ఉద్యోగం, ఒక్క పరిశ్రమ కూడా తెచ్చిన దాఖలాలు లేవన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్‌లను తీసుకువచ్చి రూ. 5లకే కడుపునిండా భోజనం అందిస్తున్నామన్నారు. అతి త్వరలోనే నియోజ కవర్గంలోని కొత్తచె రువు, ఓడిసి, నల్లమాడ, అమడగూ రు, బుక్కపట్నం మండలాల్లో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు. నల్లమాడ మండలానికి ప్రస్తుతం రూ. 3 కోట్లతో ఉపాధి హామీ పథకం క్రింద సిసి రోడ్లు మంజూరు అ య్యాయని, అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు మంజూరు చేయడ ంజరిగిందన్నారు.

దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి : వచ్చే దీపావళి పండుగకు మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను మంజూరు చేస్తామని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలియజేశారు. అలాగే మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందన్నారు. నియోజ కవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకై ఇప్పటికే ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి ముందడుగు వేశారని, అమర రాజ బ్యాటరీ యాజమాన్యంతో మాట్లాడి నియోజ ్వర్గంలోని 102 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలియజేశారు. గత ప్రభుత్వంలో పంచాయతీలను నిర్వీర్యంచేసిన ఘనతను జగన్ ముటగట్టు కున్నాడని ఎద్దేవా చేశారు. నిధులన్నీ పక్కదారికి మళ్ళించి గ్రామాల్లో అభివృద్ధి, పారిశుద్ధ్యాను భ్రష్టుపట్టించాడన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల చొరవతో రూ.1452 కోట్లు పంచాయతీలకు మంజూరు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే తమ ధ్యేయమన్నారు. అనంతరం ఇది మంచి ప్రభు త్వం స్టిక్కర్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఇంటింటికి అతికించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపుమేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం నల్లమాడ మండల ప్రజలు అందించిన ఒక లక్షల 85 వేల రూపాయలను తెదేపా మండల కన్వీనర్ మైలే శివశంకర్, విశ్రాంత ఆర్‌డిఓ రామ్మూర్తి రూ.50 వేలను విరాళంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ మీనాక్షి, సర్పంచ్ బొజ్జేనాయక్, తహశీల్దార్ రంగనాయకులు, ఎపిడిఓ కొండన్న, అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో సబ్ రిజిస్ట్రార్లు బదిలీ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సబ్ రిజిస్ట్రార్ల బదిలీల కౌన్సిలింగ్ ఆదివారం కర్నూల్ డిఐజి కార్యాలయంలో అడిషనల్ ఐజి ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కర్నూల్ నోడల్ డిఐజి కణ్యాని, చిత్తూరు జిల్లా డిఐజి గిరిబాబు, అనంతపురం డిఐజి పి.విజయలక్ష్మి కలిసి చాలా పకడ్బందీగా కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహించారు.

ధర్మవరం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న రమణరావు అనంతపురం అర్బన్ జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్‌గా, శింగనమల సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ఎస్.ఎం.డి.యూనస్ అనంతపురం అర్బన్ జాయింట్-2 సబ్ రిజిస్ట్రార్‌గా, గుంతకల్లు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న షామీర్ భాష రిజిస్ట్రేషన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నందున అక్కడే కొనసాగిస్తున్నారు. అలాగే తాడిపత్రి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తూ సెలవులో ఉన్న బసవరావు కణేకల్ సబ్ రిజిస్ట్రార్‌గా, కర్నూల్ జిల్లా కోసిగి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న కె.శ్రీని వాసులు రాయదుర్గం సబ్ రిజిస్ట్రార్‌గా, కణేకల్లు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న తాయన్న ధర్మవరం సబ్ రిజిస్ట్రార్‌గా, రాయదుర్గం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచే స్తున్న ఇ.శ్రీనివాసులు కదిరి జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్‌గా, అనంతపురం డిఐజి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ జలీల్ ఆడిట్ సబ్ రిజిస్ట్రార్‌గా, కర్నూల్ డిఐజి కార్యాలయంలో సూపరి ంటెండెంట్‌గా పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ ఐజాక్ అనంతపురం డిఐజి కార్యాల యం సూపరింటెండెంట్‌గా, ఆడిట్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శీనానాయక్ సి.కె.పల్లి సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి అనూహ్యస్పందన

100రోజుల ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లతో వివరిస్తున్న ఎమ్మెల్యే

గజమాలతో స్వాగతం పలుకుతున్న మాజీ ఎంపిపి బాబు సాహెబ్..

వివర్స్ కాలనీ మహిళలు, హారతులతో స్వాగతం ఫలికిన మహిళలు.

నల్లచెరువు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలంలోని ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి కదిరి శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ హాజర య్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి ఇంటికి సందర్శిస్తూ రాష్ట్